

Visit us @ http://epaper.suryaa.com

# సూర్య

www.suryaa.com

నిజామాబాద్

కామారెడ్డి

శుక్రవారం, 28 జూన్ 2024

పేజీలు : 04


## పోచారం శ్రీనివాస్ రెడ్డి ని కలిసిన బీర్కూర్ కాంగ్రెస్ నాయకులు

**బీర్కూర్, జూన్ 27, సూర్య మేజర్ న్యూస్**

ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ స్పీకర్, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డిని గురువారం బీర్కూర్ మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. బీర్కూర్, బైరాపూర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులతో పాటు పలువురు నాయకులు ఎమ్మెల్యేతో పాటు మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డిని కలిసి శాలువాలు, పూల మాలలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్య క్రమంలో ఎంపీపీ రఘు , శశికాంత్ బైరపూర్ పార్టీ అధ్యక్షులు విజయ పటేల్, మల్లుగౌండ, టి. సంజీవ్, రమేష్ గౌడ్, లక్ష్మణ్ తదితరులున్నారు.



## ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి బదిలీ సహజం

**బిక్కనూర్, జూన్ 27, సూర్య మేజర్ న్యూస్:**

ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి బదిలీ సహజమని మండలంలోని జంగంపల్లి నాయకులు చెప్పారు. గురువారం జంగంపల్లి గ్రామ శివారులో ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాల ప్రిన్సిపాల్ మణీ దీప్తి బదిలీ కావడంతో ఆమెను గ్రామ నాయకులు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు పుల్లూరి శివలింగం, బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అత్తిలి శ్రీనివాస్ మాట్లాడుతూ పాఠశాలలో మూడు సంవత్సరాలుగా విద్యాభివృద్ధికి కృషిచేసి విద్యార్థినీలను ఉత్తమ ర్యాంకర్లుగా తీర్చిదిద్ది జిల్లాలోనే పాఠశాలను అగ్రగామిగా నిలిపిన ప్రిన్సిపాల్ సేవలు మరువలేని అన్నారు. ఈ కార్యక్రమంలో జంగంపల్లి గ్రామ నాయకులు పాల్గొన్నారు.



## పీజీటీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**సదాశివనగర్, జూన్ 27, సూర్య మేజర్ న్యూస్**

సదాశివనగర్ మండల కేంద్రంలో గల మోడల్ స్కూల్ జూనియర్ కళాశాలలో పీజీటీ పోస్టులకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ భానుమతి తెలిపారు. పిజిటి, జువాలజీ, బోటనీ పోస్టులకు పీజీ మరియు బీఈడీ పూర్తి చేసిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు శుక్ర , శని వారాలలో డెమో ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేయ బడుతుందన్నారు. వీరికి వేతనం నెలకు 18 వేల రూపాయలు చెల్లించనున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

## ప్రాచీన కట్టడాలు పరిరక్షించాలి : జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్





**లింగంపేట్, జూన్ 27, సూర్య మేజర్ న్యూస్**

ప్రాచీన కట్టడాలను పరిరక్షించేందుకు స్వచ్ఛంద సంస్థలకు ముందుకు రావడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. ఆయన గురువారం లింగంపేట్ మండల కేంద్రంలోని నాగన్న మెట్ల భవాని సందర్శించి పరిశీలించారు. ఉపాధి హామీ పథకంతో నాగన్న మెట్ల బావకి పర్మిషన్ రోడ్డు వేస్తూ రోడ్డుకు ఇరువైపులా అవెన్యూ ప్లాంటేషన్ తో మొక్కలు నాటించాలన్నారు. బావి చుట్టూ రక్షణ ఏర్పాటు చేస్తూ నాలుగు ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. ప్రాచీన కట్టడాలను భావితరాలకు తెలియజేయడానికి స్వచ్ఛంద సంస్థలు పునరుద్ధరించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అనంతరం అమ్మ ఆదర్శ పాఠశాలలో జరుగుతున్న మర మ్మతులు పనులు పరిశీలించారు. విద్యార్థులకు మంచి రుచికరమైన వంటలను అందాలని ఏజెన్సీ నిర్వాహకులకు సూచించారు. పాఠశాలలో విద్యార్థులు సామర్థ్యాలను అడిగి తెలుసుకుని విద్యార్థులకు గణితం బోధించారు. కలెక్టర్ అడిగిన ప్రశ్నలకు విద్యార్థులు సరైన సమాధానం చెప్పడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. నోటు పుస్తకాలు పంపిణీ చేసి మంచిగా చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి పలు రికార్డులు పరిశీలించి ఆరోగ్య కేంద్రంలో వసతులను మందులు పంపిణీ తీరును సిబ్బంది వివరాలను జిల్లా ఉప వైద్యానికి శోభారాణిని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రం పరిసరాల చుట్టూ పిచ్చి మొక్కలు తొలగించాలని పంచాయతీ కార్యదర్శి శ్రావణ్ కుమార్ కు ఆదేశించారు. వీరి ఎంపీపీ గరీబున్నీసా బేగం, డిఎల్పిఒ సురేందర్, ఎంపీడీవో నరేష్, మండల విద్యాధికారి రామస్వామి పంచాయతీరాజ్ వైద్యాధికారి హిమబిందు వివిధ శాఖల అధికారులు ఉన్నారు.



## యాంత్రిక జీవనంతో అనారోగ్య సమస్యలు...?

- యోగ పై ఆసక్తి చూపుతున్న జనం
- యోగ గురిజీ నాగరాజ్ గౌడ్.



**ఎల్లారెడ్డి, జూన్ 27, సూర్య మేజర్ న్యూస్**

ప్రతి మనిషి నిత్య జీవితంలో శారీరక శ్రమ తగ్గడం యాంత్రిక జీవనంతో పలు అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి నడక సైతం తగ్గిపోవడం రెడీమేడ్ ఫుడ్ తో శ్రమలేని జీవితంతో కొలెస్ట్రాల్ పెరగడం వ్యాధులకు కారణము అవుతున్నాయి. వీటి నివారణ కు అలోపతి మందులకు బదులు ఇటీవల ప్రాచుర్యం పొందిన యోగా పట్ల పలువురు ఆసక్తి చూపుతున్నారు. యోగా శిక్షణతో పాటు మార్నింగ్ వాక్ కు ప్రాధాన్యత పెరిగింది. గతంలో ఎక్కడికైనా నడిచి వెళ్లడం జరిగేది ప్రస్తుతం ఇంట్లో నడవడం తప్ప బయటకు వెళ్తే వాహనాలను వినియోగిస్తున్నారు కూర్చున్న చోటే పనులకు సెల్ ఫోన్లో సమాచారంతో తెలుసుకోవడంతో ఉబ కాయం పెరిగిపోతుంది గ్రైండర్ కుక్కర్లు రావడంతో మహిళలకు శారీరక శ్రమ లేకుండా పోయింది గతంలో పిండి కోసం విసురాయిని వినియోగించడం లాంటి వాటితో శారీరక అవయవాల కదలికతో పని కల్పించే ప్రక్రియ ఉండేది. అన్ని రెడీమేడ్ రావడంతో శ్రమలేని పరిస్థితి నెలకొంది ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు పలువురు నడకతో పాటు ఉదయం యోగా తరగతులకు వెళ్లేందుకు ప్రస్తుతం ఆసక్తి చూపుతున్నారు. ఎల్లారెడ్డి పట్టణంలోని యోగశిక్షణలో ఉచితంగా సేవలు యోగా గురుజి నాగరాజ్ గౌడ్ తో పాటు నామ శ్రీకాంత్ అందిస్తున్నామని సూర్య మేజర్ న్యూస్ తో గురువారం తెలిపారు వారు మాట్లాడుతూ., ఎల్లారెడ్డి మండలంలోని పలు గ్రామాల్లో యోగా శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నాట్లు తెలిపారు. అలోపతి మందులకు తగ్గని రోగాలు సైతం యోగ ఆసనాలతో తగ్గుతున్నాయి. పాఠశాల స్థాయి నుండి విద్యార్థుల్లో మానసిక వికాసానికి ఆరోగ్యానికి ధ్యానం తో పాటు యోగా తరగతులను అరగంట సేపు నిర్వహించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలనికోరారు .



## బిచ్కుంద మండలంలో

# 500రూ "సబ్సిడీ గ్యాస్ సిలిండర్ అందక మహిళల ఇబ్బందులు

- అన్ని విధాలా అర్హతలు ఉన్నా వివరాలన్నీ ఆన్లైన్లో నమోదు ఉన్న సంబంధిత ప్రభుత్వ కార్యాలయాలు గ్యాస్ ఏజెన్సీ ల చుట్టూ మహిళల ప్రదక్షిణలు.
- అప్పుడే కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజల్లో వెల్లువెత్తుతున్న నిరాశక్తత. ఈ ప్రభావం రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో అధికార ప్రభుత్వమ్ పై తీవ్ర ప్రభావం చూపే అవకాశం.
- స్థానిక ఎమ్మెల్యే చొరవ చూపి దిద్దుబాటు చర్యలు ప్రారంభించాలని పలువురి అభిప్రాయం

బిచ్కుంద, జూన్ 27, సూర్య మేజర్ న్యూస్

బిచ్కుంద మండలంలో పలువురు గృహ వినియోగదారులైన అన్ని విధాల అర్హతలు ఉండి మహిళల పేరున ఉన్నటువంటి గ్యాస్ సిలిండర్ కనెక్షన్ల విషయమై అధికార కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో 500 కే గ్యాస్ సిలిండర్ అన్న నినాదం కొందరు లబ్ధిదారులకు వరమైతే మరికొంత మంది లబ్ధిదారులకు అందని ద్రాక్షల మారింది. కారణం ఈ కేవైసీ చేయించుకోక బ్యాంకు ఎకౌంటు వివరాలు సక్రమంగా లేక ప్రజాపాలన దరఖాస్తులలో పేర్కొనబడలేక సిబ్బంది ఆన్లైన్ ప్రక్రియ నమోదులో దొర్లిన తప్పులతో కొందరికి లబ్ధి చేకూరకపోగా అన్ని ఉన్నా అల్లుడి నోట్లో శని ఉన్న చందంగా ఈ కేవైసీ పూర్తి చేసుకుని దరఖాస్తు ప్రక్రియలోనూ ఎలాంటి తప్పులు లేకున్నప్పటికీ బ్యాంకు వివరాలు అన్ని సక్రమంగా పొందుపరిచినప్పటికీ ఆన్లైన్లోనూ అన్ని వివరాలు సరిపోలినప్పటికీ గత ఎన్నికల ముందే రావాల్సిన 500 రూపాయల గ్యాస్ సిలిండర్ అందక పెద్ద మొత్తంలో మండల పరిధిలోని మహిళ గ్యాస్ సిలిండర్ లబ్ధిదారులు ప్రభుత్వ కార్యాలయాలు గ్యాస్ సిలిండర్ ఏజెన్సీల చుట్టూ రోజువారి చెక్కర్లు కొడుతున్నారే తప్ప నేటికీ లబ్ధి చేకూరడం లేదు అంతేకాకుండా గత మూడు నెలల క్రితం ఎన్నికల నిబంధనల అమల్లో భాగంగా ఎన్నికల కోడ్ దృష్ట్యా సరిదిద్దున పొరపాట్లకు రావాల్సిన వాటికి బ్రేకులు పడగా అన్ని విధాలా అర్హతలు ఉండి వివరాలన్నీ కరెక్ట్ గా ఉన్నప్పటికీ ఎన్నికలకు మూడు నెలల ముందుకి వివరాలన్నీ నమోదుకు సరిపోలి ఉన్నప్పటికీ నేటి వరకు అర్హులైన లబ్ధిదారులకు కొందరికి అంది పెద్ద మొత్తంలో అర్హులైన లబ్ధిదారులకు అందకపోవడంతో ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలైన నుండి మండలంలోని ఆయా గ్రామాలతో పాటు మండల కేంద్రంలోనూ లబ్ధిదారు లైన మహిళలు తమ నిరాశ భావం వ్యక్తం చేస్తున్నారు సదరు నిరాశ నిరాశక్యత భావం రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పెద్ద ఎత్తున ప్రభావం చూపి ప్రభుత్వ మార్పు కోసం నాటి అధికార ప్రభుత్వ ప్రజా ప్రతినిధుల ఆగడాలకు విసిగిపోయిన జనాలు కనీసం అధికార మార్పిడి ద్వారానైనా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తమకు అన్ని విధాల లబ్ధి చేకూరుతోందన్న ఆశాభావంతో ఓట్లు వేశాము తప్ప ఇలా గత ప్రభుత్వ విధానాల కంటే ఘోరంగా ఏ ప్రభుత్వ కార్యాలయానికి వెళ్లిన అధికారులలో జవాబు దారి తనం లేకపోవడం నిర్లక్ష్య ధోరణి అవలంబించడం చెప్పుడు మాటలకు ప్రాధాన్యతనిస్తూ లబ్ధిదారులను విసిగించడం వంటి చర్యలకు పూనుకోవడం మూలంగా అధికార ప్రభుత్వంపై అప్పుడే ప్రజల్లో నిరాశక్తత ప్రభావం చూపుతోంది అంతేకాకుండా అధికారులు సైతం ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తూ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనేలా పెద్ద ఎత్తున సమస్యలు సృష్టిస్తూ అధికార కాంగ్రెస్ పార్టీ పై వ్యతిరేక సంకేతాలు తెచ్చేలా కొందరు అధికారులు స్థానికంగా ఉండకుండా మరికొందరు అధికారులు కార్యాలయాలలో సకాలంలో అందుబాటులో లేకుండా ముప్పతిప్పలకు గురి చేస్తున్నారు ఈ విషయమై రానున్న స్థానిక సంస్థల ఎన్నికల పై ప్రభావం పడకుండా స్థానిక జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు అదేవిధంగా అధికార కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు ప్రజలకు ప్రభుత్వ విధానాలపై భరోసా వచ్చే తరహాలో అర్హులైన లబ్ధిదారులకు సంబంధించి 500 సబ్సిడీ గ్యాస్ సిలిండర్ లబ్ధి చేకూరేలా, మిగతా ప్రభుత్వ పథకాలకు అర్హులయ్యేలా దిద్దుబాటు చర్యలు తక్షణం తీసుకుంటే ప్రజల్లో ఇప్పుడిప్పుడే అధికార కాంగ్రెస్ ప్రభుత్వం పై ఏర్పడుతున్న నిరాశ నిస్పృహ భావాలను చల్లార్చి అధికార ప్రభుత్వానికి ఎలాంటి మచ్చ రానీయకుండా కాపాడుకోవాలని పలువురు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ సానుభూతిపరులు మరియు ప్రభుత్వ పథకాలకు అర్హులుగా ఉండి లబ్ధి పొందలేకపోతున్న లబ్ధిదారులు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటుంది : మాజీ ఎమ్మెల్యే



బిక్కనూర్, జూన్ 27, సూర్య మేజర్ న్యూస్

బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ చెప్పారు. గురువారం మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త నవ్య రోడ్డు ప్రమాదంలో ఇటీవల మృతి చెందగా పార్టీ తరపున మంజూరైన రెండు లక్షల ప్రమాద బీమా చెక్కును మృతురాలి భర్త స్వామి గౌడ్ కు అందజేశారు. అలాగే బీబీపేట్ మండలం యాడరం గ్రామానికి చెందిన అరేటి వడ్ల సంగమేశ్వర మృతి చెందగా అతని భార్య ఆరేటి స్వప్నకు రెండు లక్షల పార్టీ ప్రమాదా బీమా చెక్కును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలు ప్రమాదానికి గురైతే వారి కుటుంబం వీధిన పడకుండా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కార్యకర్తల తరపున ప్రమాద బీమా చేయించాడన్నారు. నియోజకవర్గంలోని పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ప్రేమ్ కుమార్, బిబిపేట్ ఎంపీపీ బాలమణి పార్టీ నాయకులు భూమి రెడ్డి, అత్తిలి శ్రీనివాస్, బిక్కాజి బల్వంత్ రావు, రమేష్, పార్టీ అధికార ప్రతినిధి బల్వంత్ రావు పాల్గొన్నారు.



# దోమలు బాబోయ్ దోమలు...!

- గ్రామాల్లో కానరాని ఫాగింగ్ మిషన్
- టైఫాయిడ్ , మలేరియా జ్వరాలతో బాధపడుతున్న ప్రజలు.
- కార్యదర్శులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న గ్రామ ప్రజలు.

ఎల్లారెడ్డి, జూన్ 27, సూర్య మేజర్ న్యూస్

ఎల్లారెడ్డి మండలంలోనీ ఆయా గ్రామాల్లో మరియు ఎల్లారెడ్డి మున్సిపల్ పట్టణ కేంద్రంలోని ఆయా వార్డుల్లో దోమలు బాబోయ్ దోమలు అంటూ ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. దోమల బెడద నివారణకు మున్సిపల్ అధికారులు గ్రామపంచాయతీ సర్పంచులు కార్యదర్శులు చర్యలు చేపట్టకపోవడంతో గ్రామాలలో ప్రజలు రోగాల బారిన పడుతున్నట్లు ప్రజలు ఆవేదన చెందుతున్నారు. గ్రామాలలో నివసించే గ్రామస్తులు సర్పంచులపై గ్రామ కార్యదర్శులకు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎక్కడి మురికి అక్కడే ఉండడంతో దోమలు పెరిగి టైఫాయిడ్ మలేరియా జ్వరాలకు కారణం అవుతున్నాయని వాటి బారిన పడి ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నామని అంటున్నారు. ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో తూతూ మంత్రంగా ఫాగింగ్ మిషన్ ఎప్పుడో నెలకు ఒకసారి అలా తిప్పుతారు. ప్రభుత్వ పాఠశాలలు రెసిడెన్షియల్ పాఠశాలలో ఉండే పిల్లలు రోగాల బారిన పడుతున్నారని ఆయా పాఠశాలలో ఫాగింగ్ మిషన్ యంత్రాన్ని ఒక్కసారి కూడా తీసుకెళ్లకపోవడంతో విద్యార్థులు సైతం రోగాల భారీన పడి తమ సొంత ఊర్లకు వెళ్ళిపోతున్నారని పాఠశాల ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా ఆయా గ్రామాల్లో పల్లెల్లో విపరీతంగా దోమల పెరిగిపోవడంతో ఎక్కడ చూసినా జ్వరాలు విరోచనాలతో బాధపడుతున్నట్లు అంటున్నారు. పల్లె ప్రగతిలో భాగంగా అన్ని గ్రామ పంచాయతీలకు ఫాగింగ్ మిషన్లు సరఫరా చేసింది. పంచాయతీ కార్యదర్శులు సర్పంచ్ల నిర్లక్ష్యం మూలంగా ఫాగింగ్ మిషన్లు మూడు రోజుల ముచ్చటగా మారాయి అని ఆయా గ్రామ ప్రజలు అంటున్నారు మండలంలోని అన్ని గ్రామాలలో ఫాగింగ్ చేయకపోవడంతో దోమల బెడదతో ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.





# చెరువులో పడి వ్యక్తి మృతి.

ఎడపల్లి, జూన్ 27, సూర్య మేజర్ న్యూస్



రఘుపతి మమత గురువారం ఉదయం అంధజ 9 గంటల సమయంలో పోలీస్ స్టేషన్కు వచ్చి తన భర్త (మృతుడు) అయిన రఘుపతి శ్రీనివాస్ వయసు (35) సంవత్సరాలు, వారి కులస్తులతో కలిసి అంబం గ్రామంలో గల పోతాయి చెరువు (ఊరు చెఱువు) లో చేపలు పట్టడానికి వెళ్లి ప్రమాదవశాత్తు కర్నే (వల)కి తట్టుకొని అందులోనే పడి చనిపోయాడని, అట్టి మృతి మీద తనకు ఎలాంటి అనుమానం లేదు అని ఫిర్యాధు చేయగా చట్టపరమైన చర్యకై కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించడం జరిగిందిని ఎడపల్లి ఎస్సై వంశీకృష్ణ రెడ్డి తెలిపారు.

# లింగంపేటలో మురికి కాలువల క్లీనింగ్

లింగంపేట్, జూన్ 27, సూర్య మేజర్ న్యూస్

లింగంపేట్ మండల కేంద్రంలో గురువారం మురికి కాలువలను ఈవో శ్రవణ్ కుమార్ శుభ్రం చేయించారు. వర్షాకాలంలో ప్రజలు ఎలాంటి రోగాల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తగా పలు వీధుల్లో మురికి కాలువలను పారిశుద్ధ కార్మికులతో తీయించారు.



## తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ చేసిన దుండగులు

**బోధన్, జూన్ 27, సూర్య మేజర్ న్యూస్**

నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని ఆచన్ పల్లి లో ఇంట్లో ఎవరు లేని సమయం చూసి, ఇదే అదునుగా దొంగలు దొంగతనానికి పాల్పడ్డారు. హైదరాబాద్ నివాసి హరిచంద్ర దగ్గరికి తన తల్లిదండ్రులు బోధన్ నివాసులు ఇంటికి తాళం వేసి వెళ్లగా తిరిగివచ్చి చూసేసరికి ఇంటి తాళం, బీరువా తాళం పగల కొట్టింది ఉందని, సుమారు 12 తులాల బంగారం, 35 తులాల వెండి, 40 వేల నగదును అపహరణకు గురైందని, ఇది దొంగల పనని గ్రహించి వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశామని, టౌన్ సిఐ వీరయ్య తన బృందంతో వచ్చి పర్యవేక్షించారని ఈ దొంగతనం 18వ తేదీ రాత్రి జరిగినట్టు సీసీ ఫుటేజ్ లో రికార్డ్ అయిందని, పోలీసులు వెంటనే చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని బాధితులు తమ ఆవేదనను తెలిపారు.





## మోడరన్ డంపింగ్ యార్డ్ ను పరిశీలించిన అదనపు కలెక్టర్.

**ఎడపల్లి, జూన్ 27, సూర్య మేజర్ న్యూస్**

ఎడపల్లి మండల కేంద్రంలోని రూర్బన్ పథకంలో భాగంగా నిర్మించిన మోడ్రన్ డంపింగ్ యార్డ్ ను అదనపు కలెక్టర్ అంకిత్ మరియు డిఆర్డిఓ సాయ గౌడ్ తో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడ్రన్ డంపింగ్ యార్డ్ ను మహిళల స్వయం సహాయక సంఘాలకు అప్పగించి నిర్వహిస్తామని తెలిపారు. ఏదైనా ఒక మహిళా సంఘాన్ని 10 మందితో కూడిన ఒక టీం ను ఏర్పాటు చేసి వారికి హైదరాబాదులో శిక్షణ ఇచ్చి మోడరన్ డంపింగ్ యార్డ్ ను నేర్పిస్తామని వారు తెలిపారు. ప్లాస్టిక్,వ్యర్థ పదార్థాలు సేకరించి మిషన్ ద్వారా ప్రెస్ చేసి వాటిని కాటన్ గా తయారుచేసి కర్మాగారాలకు విక్రయిస్తారని, దీని ద్వారా మహిళా సంఘాలు ఆర్థికంగా బాగుపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్ నాయక్, ఎంపీఓ రవి ప్రకాష్ రెడ్డి, ఏపీఎం సాయిలు ఏపీఓ శ్రీవాణి, పాలకవర్గ సభ్యులు, సీసీ,విఓలు,తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ మండల కమిటీ సమీక్ష సమావేశం

**రాజంపేట, సూర్య మేజర్ న్యూస్, జూన్ 27**

మండలంలోని బస్వన్న పల్లి గ్రామంలో యాదవ సంగంలో కాంగ్రెస్ మండల కమిటీ సభ్యులతో మరియు గ్రామ అధ్యక్షులతో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర ప్రణీత్ రెడ్డి సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఎలక్షన్లో ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేయడం హర్షనీయం. అదేవిదంగా ఆరు గారంటీ లో భాగంగా గృహజ్యోతి అర్హులను గ్రామంలో గుర్తించి, వారికి అవగాహన కల్పించి మండల ఆఫిస్లో దరఖాస్తు చేసుకునెల తెలపడం జరిగింది. వచ్చే పథకాలు ఏదైనా గ్రామంలో ప్రతి కార్యకర్త ముందుండి అర్హులను గుర్తించి వారికి పథకాలు అందేలా చూడాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర ప్రణీత్ రెడ్డి, ఉపాధ్యక్షులు మాశెట్టి శ్రీధర్, సెక్రటరీ సంజీవ రెడ్డి, బీసీ సెల్ ఉపాధ్యక్షుడు బీరయ్య, ఎస్సి సెల్ అధ్యక్షుడు సహాదేవ్, సలహాదారులు, రాజు, సాయిలు, మండల యూత్ ఉపాధ్యక్షులు బాల్ రాజ్, జనరల్ సెక్రటరీ ఎర్ర శ్రీకాంత్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు పాల్గొనడం జరిగింది.



## మత్స్య పారిశ్రామిక సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక





**కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, జూన్ 27**

కామారెడ్డి జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. ఈ సంఘంలో సుమారు 254 మంది సభ్యులు ఉండగా 25 మంది పాలక వర్గానికి నామినేషన్లు దాఖలు చేయగా ఒకరిని ఎన్నుకున్నట్లు అధికారులు తెలిపారు. 24 మంది అభ్యర్థులు పోటీ చేసి ప్రభుత్వ అధికారులు సంఘ భవనంలో నిర్వహించిన రెండు పోలింగ్ కేంద్రాల్లో 225 మంది ఓట్లు పోలయ్యాయి. ఓట్ల లెక్కింపులో 9 మంది అభ్యర్థులు గెలుపొందినట్లు అధికారులు ప్రకటించారు. ఈ తొమ్మిది మంది డైరెక్టర్లకు మళ్లీ అధికారులు సీక్రెట్ బ్యాలెట్ ఎన్నికన నిర్వహించి ఆ వివరాలు క్రింద విధంగా పొందుపరచారు. గంగపుత్ర సంఘం మత్స్య పరిశ్రమగా సంఘం ఎన్నికలు ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి ఎన్నికలు ఏకగ్రీవం కాకుండా సీక్రెట్ బ్యాలెట్ ద్వారా పోలింగ్ ద్వారా ఎన్నికల ద్వారా గెలుపొంది ఈ కార్యవర్గాన్ని అధికారికంగా ప్రకటిస్తారు. ఈ సంవత్సరం మత్స్య పారిశ్రామిక సంఘం ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన సంఘ అధ్యక్షులుగా కురుపుల మహేందర్ ను ఎన్నుకోగా, ఉపాధ్యక్షులుగా పాక నారాయణ, కార్యదర్శిగా కోరుపుల సురేష్, డైరెక్టర్లుగా ఆచారపు ఎల్లయ్య ,దువ్వల సత్య ప్రకాష్ ,పంపర్ విష్ణు, ప్రసాద్ లాలి రాజు దువ్వల శ్రీనివాస్,, దువ్వల రవికాంత్, గెలుపొందినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. అనంతరం గెలుపొందిన వారికి ధ్రువీకరణ పత్రాలను అందజేశారు .అనంతరం మత్స్య పరిశ్రమిక సంఘం ఆధ్వర్యంలో కలిసికట్టుగా ఉండి అన్ని కార్యక్రమాలలో పాల్గొని ఇలాంటి విషయాన్నయినా అందరితో చర్చించి ఈ సంఘాన్ని అభివృద్ధి చెందే దిశగా పాటు పడతామని మత్స సంఘం అధ్యక్షులు కొలుపుల మహేందర్ అన్నారు. మత్స్యకారులకు ఎల్లవేళలా ముందుండి ఏ సమస్య అయినా పరిష్కరిస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ప్రభుత్వంతో చర్చించి మత్స్య కార్మికులకు సబ్సిడీపై వచ్చే ప్రతి మత్స్యకారులకు బెనిఫిట్స్ ఉండేందుకు స్థానిక నాయకులతో మాట్లాడి మత్స్య కార్మికుల అభివృద్ధిని కాపాడుతానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారులు ఈ కార్యక్రమంలో మత్స్య కార్మిక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలను కలిసి కట్టుగా నిర్మూలించేందుకు కృషి చేద్దాం

**సదాశివనగర్, జూన్ 27, సూర్య మేజర్ న్యూస్**

సదాశివనగర్ మండల మహిళా సమాఖ్య సమావేశంలో ఇన్స్ ఫైర్ సొసైటి ఫర్ రూరల్ డెవలప్మెంట్ (ఐ.యస్.ఆర్.డి) స్వచ్ఛంద సంస్థ ఆద్వర్యంలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేఖ దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఏ.పి.యం రాజిరెడ్డి మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం వల్ల విద్యార్థులు,యువత, ప్రజలు ఎలా ఇబ్బందులకు మరియు సమస్యలకు గురి అవుతున్నారో అవగాహన పెంచడంతో పాటు, ఈ సమస్యను పరిష్కరించడానికి అవసరమైన చర్యలను వివిద ప్రభుత్వ శాఖలు చేపడుతున్న మనం అందరం సమిష్టిగా ఎదుర్కోవాల్సిన సమయం వచ్చింది అన్నారు. ఐ.యస్.ఆర్.డి స్వచ్ఛంద సంస్థ ప్రదాన కార్యదర్శి అమృత రాజేంధర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా మన సమాజానికి అనేక రకాల సమస్యలను ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. ఇది వ్యక్తుల ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావాలను చూపుతుందని, సామాజిక-ఆర్థిక అభివృద్ధికి ఆటంకంగా మారుతుంది. మాదకద్రవ్యాల వాడకం మరియు అక్రమ రవాణా వల్ల కుటుంబాలకు కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. ఒకప్పుడు పెద్ద నగరాలలో ఈ సంస్కృతి ఉండే నేడు మన గ్రామానికి మన వాడకు మన ఇంటికలోకి వచ్చింది. ఆదిలోనే మాదక ద్రవ్యాల



వినియోగం అపక పోతే తీవ్ర నష్టం వాటిల్లుతుంది నేర కార్యకలాపాలు పెరిగిపోతున్నాయి. సమాజంలో అశాంతి వ్యాప్తిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరు ఈ సమస్యను సమర్థవంతంగా ఎదుర్కొనటానికి కృషి చేయమని విజ్ఞప్తి చేస్తున్నాము. మాదకద్రవ్యాల వాడకాన్ని నిరోధించడానికి మరియు వాటి అక్రమ రవాణాను అరికట్టడానికి ప్రభుత్వాలు, ప్రైవేట్ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు మరియు సామాజిక సంస్థలు కలిసి సమన్వయంతో డ్రగ్స్ రహిత జిల్లాగా మారుద్దామని తెలిపారు . మాదకద్రవ్యాల వాడకం మరియు అక్రమ రవాణా వ్యతిరేకంగా అందరం కలసికట్టుగా పోరాడుదాం. మన సమాజాన్ని సురక్షితం మరియు ఆరోగ్యవంతంగా ఉంచేందుకు కృషి చేద్దామని అన్నారు. ఈ కార్యక్రమలో మండల సమాఖ్య అధ్యక్షురాలు శోభ, ఐ.యస్.ఆర్.డి స్వచ్ఛంద సంస్థ ప్రతినిది విఠల్ రావు, సిసిలు ఆంజనేయులు, రాములు, నరేందర్, లింగం, సౌజన్య, కృష్ణాంజలి, పర్యవేక్షణ సమాఖ్య సిబ్బంది లత, గ్రామ సంఘల అధ్యక్షులు సిబ్బంది పాల్గొన్నారు.

# పంచాయతీల నిధుల దుర్వినియోగం

## లెక్కల్లో రూపాయలు 7.59 కోట్ల తేడాలు గుర్తింపు






**కామారెడ్డి బ్యూరో, జూన్ 27, సూర్య మేజర్ న్యూస్**
పంచాయతీ ఎన్నికలు పక్కదారి పట్టిన వ్యవహారంపై ఆడిట్ అధికారులు దృష్టి సారిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఖర్చు చేసిన నిధులను తిరిగి రాబట్టడానికి చర్యలు ప్రారంభించారు. ఆయా పంచాయతీలకు రిపోర్ట్ లేఖలను పంపించారు. 2022 23 వార్షిక ఏడాదికి సంబంధించిన పంచాయతీల లెక్కలపై ఆడిట్ శాఖ లోపాలను ఎత్తి చూపించింది. ఆయా పాలకవర్గాల నిర్లక్ష్య వైఖరికి బహిర్గతం చేసింది నిధుల దుర్వినియోగం లెక్కల్లో తేడాలు నిబంధనలకు వ్యతిరేకంగా చేసే ఖర్చులు వివరాలను వెల్లడించింది.వీటిని ప్రభుత్వానికి నివేదించనుంది జిల్లాలో 526 పంచాయతీల ఆడిట్ నివేదికలు పూర్తికాగా 6418 అభ్యంతరాలు వ్యక్తం అయ్యాయి .మొత్తంగా 7.59 కోట్ల లెక్కలకు తేడాలు ఉన్నట్లు అధికారులు పేర్కొంటున్నారు.

### అభ్యంతరాలు అనేకం

పంచాయతీలకు ప్రతి నెల కేంద్ర రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులు అందుతున్నాయి .ఇవే కాకుండా స్థానికంగా విధించే పనులు అదనం జనరల్ ఫండ్ ఆర్థిక సంఘాల నిధులు ఆదాయ వేయాలి. తేడా ఉన్నట్లు అధికారులు గుర్తించారు. నిధులను నిర్దేశిత పనులకు కాకుండా ఇతర పనులకు మళ్లించినట్లు తేలింది కొన్ని చోట్ల ఖర్చులకు సంబంధించిన ఓచర్ల సక్రమంగా లేవని తేల్చారు కొన్ని గ్రామాల్లో వసూలు చేసిన పనులు పంచాయతీల్లో జమ చేయలేదు ఇంటి పనులకు సంబంధించిన డిమాండ్ నోటీసులు ఇవ్వడంలో అధికారులు వైఫల్యం చెందారు. నిర్వహణ వివరాలు కొన్ని పంచాయితీలు రికార్డుల్లో చూపకపోవడం ఆడిటర్ తప్పుపట్టారు .పంచాయతీ ట్రాక్టర్ల నిర్వహణ జీతభత్యాలు డీజిల్ ఖర్చులు తాగునీటి కోసం చేస్తున్న ఖర్చులపై పలు అభ్యంతరాలు వ్యక్తం అయ్యాయి ..వీటన్నింటికీ సరైన లెక్కలు పంచాయతీల వద్ద లేకపోవడంతో ఆడిట్ శాఖ సంబంధిత అధికారులకు నోటీసులు జారీచేస్తుంది.

### ఆర్ఆర్ చట్టం ద్వారా జమ

పంచాయతీల్లో బాధ్యులకు ఆడిట్ అధికారులు ముందుగా రిపోర్టు లేఖలు పంపిస్తారు. 60 రోజుల వరకు వీటిని సమాధానం చెప్పుకోవడానికి అవకాశం ఉంటుంది. సమాధానం రాకుంటే ప్రత్యేక లేఖలు జారీ చేస్తారు .దీనికి కూడా 60 రోజుల గడువు ఉంటుంది .అయినా స్పందన కరవైతే మూడోసారి సర్చార్జి లేఖలు పంపిస్తారు. ఈ లేఖలు ఒక 100 20 రోజుల గడువు ఉంటుంది. ఈ లోక సమాధానం రాకుంటే బాధ్యుల నుంచి సొమ్ము రాబడతారు అవసరమైతే ఆరా రియాక్ట్ అమలు చేసిన జమలు చేయిస్తారు.

### డబ్బులు రాబడతాం- అధికారులు

పంచాయతీలు నిధులు దుర్వినియోగం చేస్తే తప్పకుండా రాబడతాం. నిధులు పక్కదారి పట్టినట్లు తెలిస్తే సంబంధి పంచాయతీకి లేఖలు పంపిస్తా ముందుగా రిపోర్టు లేక తర్వాత ప్రత్యేక లేఖ సర్చార్జి లేఖలను అందజేస్తాము.మీ లోక సదర్ పంచాయతీలు వారి ఆదాయ వేయాల లెక్కలను ఆధారాలతో సహా చూపించాలి. లేకుంటే బాధ్యులకు నోటీసులు జారీ చేస్తాం అని జిల్లా ఆడిటర్ అధికారి కిషన్ పామర్ తెలిపారు.

# ఫీజుల దోపిడీని అరికట్టాలి

**కామారెడ్డి రూరల్, సూర్య మేజర్ న్యూస్, జూన్ 27:**
జిల్లాలోని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల ఫీజుల దోపిడీ అరికట్టాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. అధిక ఫీజుల విషయమై జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో బిసి విద్యార్థి, పిడిఎస్యు, విజెఎస్, ఏఐఎఫ్ డీఎస్, ఏఐఎఫ్ డివై సంఘాల నాయకులు నీల నాగరాజు, జబ్బర్ నాయక్, లక్ష్మణ్ యాదవ పాల్గొన్నారు.



# 29న జిల్లా స్థాయి పోటీలు: డీఈవో రాజు

**కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, జూన్ 27**
ప్రపంచ పర్యావరణ దినోత్సవాల్లో భాగంగా జిల్లాలోని 8, 9 తరగతుల విద్యార్థులకు ఈనెల 29న పలు అంశాలలో పోటీలు నిర్వహించనున్నారు. పోస్టర్ మేకింగ్, కవిత రచన అంశాలలో జిల్లా స్థాయి పోటీలు నిర్వహించనున్నట్లు డీఈవో ఎస్. రాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో గల భవిత హైస్కూల్ లో ఉదయం 10 గంటలకు పోటీలు ప్రారంభమవుతాయని చెప్పారు.



# సీఐ నరేష్ ఆధ్వర్యంలో భారీగా వాహనాల తనిఖీలు

**సరైన పత్రాలు లేని నంబర్ ప్లేట్లు వాహనాల సీజ్ అన్ని విధాల ట్రాఫిక్ నిబంధనలకు లోబడే వాహనాలను నడపాలని మైనర్లకు వాహనాలు నడపరానీయద్దని పిలుపు**

**బిచ్కుంద, సూర్య మేజర్ న్యూస్, జూన్ 27**
బిచ్కుంద మండల కేంద్రంలోని స్థానిక ఆర్టీసీ బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో సీఐ జగడం నరేష్ ఆధ్వర్యంలో పోలీసులు వాహనాల తనిఖీలను నిర్వహించారు. ఎలాంటి ధ్రువపత్రాలు లేని వాహనాలు నంబర్ ప్లేట్ లో లేని 28 వాహనాలు సీజ్ చేసి స్థానిక పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా సిఐ జగడం నరేష్ మాట్లాడుతూ వాహనచదకులు వాహనాలకు సంబంధించిన ధ్రువపత్రాలను డ్రైవింగ్ లైసెన్సులను కలిగి ఉండాలని అంతేకాకుండా వాహనాలకు సంబంధించి ముందు వెనక నంబర్ ప్లేట్లను తప్పకుండా ఏర్పాటు చేసుకోవాలని మైనర్లకు వాహనాలు ఇవ్వకుండా మైనర్లు వాహనాలు నడపకుండా చూడాలని ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరూ తూచా తప్పకుండా పాటించాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ట్రాఫిక్ నిబంధనలో భాగంగా పెద్ద ఎత్తున జరిమానాలతో పాటు అవసరమైతే శిక్షలు కూడా విధించే చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో బిచ్కుంద సీఐ జగడం నరేష్ తో పాటు స్థానిక ఎస్సై మోహన్‌రెడ్డి మరియు పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.



# కుటుంబ నియంత్రణకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

**బిక్కనూర్, జూన్ 27, సూర్యా మేజర్ న్యూస్**
కుటుంబ నియంత్రణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, మండల వైద్యాధికారి యెమీమా చెప్పారు. గురువారం ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో గర్భిణీలకు, బాలింతలకు కుటుంబ నియంత్రణ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీలు ప్రసవం అయిన తర్వాత మరో కాన్పు మధ్య కనీసం మూడు సంవత్సరాల గ్యాపు వచ్చేలా చూడాలని వారికి వివరించారు. గర్భిణీ డెలివరీ కాగానే పి పి ఐ యు సి డి వేయించుకోవడం ద్వారా తల్లి సురక్షితంగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా కుటుంబ నియంత్రణ పద్ధతులను బాలింతలకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికార కేంద్ర సభ్యురాలు శిరీష, ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ, స్టాఫ్ నర్స్ చైతన్య, సూపర్వైజర్లు సువర్ణ, హరిత, ఏఎన్ఎంలు మంజుల, యాదమ్మ, ఆశా కార్యకర్తలు ఉన్నారు.



# అనీమియా వ్యాధిగ్రస్తురాలికి ఓ పాజిటివ్ రక్తం అందజేత.

**కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, జూన్ 27:**
కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సిటీ న్యూరో వైద్యశాలలో రక్తహీనతతో బాధపడుతున్న కల్పన (28) కు ఓ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో రక్తనిధి కేంద్రాలలో వారికి కావలసిన రక్తం దొరకకపోవడంతో జిల్లా కేంద్రానికి చెందిన పాత అఖిల్ మానవతా దృక్పథంతో ఓ పాజిటివ్ రక్తాన్ని స్వచ్ఛందంగా ముందుకొచ్చి అందజేసి ప్రాణదాతగా నిలవడం జరిగిందని, ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు అన్నారు.